ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జూలై 20 : ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం అయిజ మున్సిపాలిటీకి చెందిన వంశీకి శస్త్రచికిత్స కోసం మంజూరైన రూ.60వేల సీఎం సహాయనిధి చెక్కును కర్నూల్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంద జేశారు. సీఎం సహాయనిధి ద్వారా నియోజకవర్గంలోని ఎంతో మందికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. బాధితుల పక్షాన ప్రభుత్వంతో చర్చించి సాధ్యమైనంత మేరకు చెక్కులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

● రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

చెక్కులను అందజేస్తున్న చిన్నారెడ్డి, మేఘారెడ్డి

పెద్దమందడి, జూలై 20: అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదా రులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్, కల్యా ణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శని వారం తాసీల్దార్ కార్యాలయంలో అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. సీఎంఆర్ 56, కల్యాణలక్ష్మి 8, షాదీముబారక్ చెక్కులను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాల పరిశీలన

ఖిల్లాఘణపురం, జూలై 20: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి శనివారం సందర్శిం చారు. ముందుగా పదో తరగతి విద్యార్థు లతో మాట్లాడారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. గణిత ఉపా ధ్యాయురాలు శోభ సొంత ఖర్చుతో విద్యార్థులకు ఏర్పాటు చేసిన గణిత ల్యాబ్‌ను పరిశీలించి అభినందించారు. పాఠశాలకు స్వీపర్, అటెండర్, కంప్యూట ర్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

మజీద్ ఏర్పాటుకు ఆర్థికసాయం

గోపాల్‌పేట, జూలై 20: రేవల్లి మండల కేంద్రంలో జామియా మజీద్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి ముస్లింకుల శనివారం తన నివాసంలో రూ.లక్షా 50 వేల ఆర్థిక సాయం అంద జేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మె ల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ దవాఖాన సందర్శన

మండల కేంద్రంలోని ప్రభుత్వ దవా ఖానను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుడు చిన్నారెడ్డి శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా రికార్డులు, పరిస రాలను పరిశీలించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, జూలై 20: మండలంలోని మిరాసిపల్లికి చెందిన బాధితులు సీఎంఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా.. మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి శని వారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మిరాసిపల్లికి చెందిన పి.రాములకు రూ.60వేలు, సరస్వతికి రూ.15వేలు, లిండికు రూ.48వేలు, బాలస్వామికి రూ. 25వేలు, అరుణకు రూ.9వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, కిరణ్‌కుమార్, శేఖర్ రెడ్డి, రాములు, రాఘవేందర్, మహేశ్వర్, శ్యాంరెడ్డి తదితరులు ఉన్నారు.

వనపర్తి ఎస్పీని కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఎస్పీ గిరిధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, జూలై 20: వనపర్తి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆర్.గిరిధ ర్‌ను శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయ కులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆ ర్ఎస్ నాయకులు ఎస్పీగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల విషయంలో నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. బీఆర్ ఎస్ అన్ని విధాలుగా పోలీస్ శాఖకు సహ కరిస్తుందని నాయకులు ఎస్పీకి వివరిం చారు. ఎస్పీని కలిసిన వారిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు నాగన్నయాదవ్, కంచెరవి, మాజీ కౌన్సి లర్ తిరుమల్, నాయకులు రమేశ్‌గౌడ్, రహీం, శ్రీను ఉన్నారు.

ఎస్పీకి సన్మానం

పాన్‌గల్, జూలై 20: మండలంలోని మాందాపూర్ మాజీ సర్పంచ్ జయరా ములుసాగర్, మండల నాయకులు గోవ ర్ధన్‌సాగర్, రఘువర్ధన్‌సాగర్, మధుసా గర్ శనివారం ఎస్పీ గిరిధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిం చారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్ష ణకు పాటుపడాలని ఆకాక్షించారు. కార్య క్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TOLET SHOPS
★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.
NT-MBNR

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ను పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W) Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కొత్తకోటలో కూలిన రజీయాబేగం ఇల్లు

పిల్లికుంటతండాలో పడిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ తిరుపతయ్య

ముసురేసింది..

● ఎడతెరిపిలేని వర్షంతో జనం ఇక్కట్లు
● పలు చోట్లు కూలిన ఇండ్లు
● జోగుళాంబ గద్వాల జిల్లాలో 20.4, వనపర్తిలో 27 మి.మీ. వర్షపాతం

గద్వాల, జూలై 20: జోగుళాంబ గద్వాల జిల్లాలో మూడు రోజులుగా ముసురు వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం నుంచి ముసురు కురుస్తుండడంతో ప్రజలతోపాటు రైతులు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. శనివారం జిల్లాలో కురిసిన వర్షాపాతం వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాల 18.2 మిల్లీ మీటర్లు, గట్టు 19.5ఎంఎం, ధరూర్ 10.3 ఎంఎం, కేటిదొడ్డి 16.7ఎంఎం, మల్దకల్ 12.5 ఎంఎం, అలంపూర్ 20.7ఎంఎం, ఇటిక్యాల 16.0ఎంఎం, మానవ పాడు 19.8ఎంఎం, ఉండవెల్లి 24.2ఎంఎం, వడ్డేపల్లి 32.6ఎంఎం, అయిజ 23.5ఎంఎం, రాజోళి 30.6 ఎం ఎం నమోదైంది. వడ్డేపల్లి మండలంలో అత్యధికంగా 32.6 ఎంఎం నమోదు కాగా అత్యల్పంగా ధరూర్ మండలంలో 10.3 ఎంఎం వర్షపాతం నమోదైంది. జిల్లా మొత్తం 244.7 ఎంఎం వర్షపాతం నమోదు కాగా.. సరాసరి వర్షపాతం 20.4మిల్లీ మీటర్ల నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వనపర్తి జిల్లావ్యాప్తంగా 27.0 మి.మీ వర్షపాతం

వనపర్తి టౌన్, జూలై 20: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వనపర్తి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షపు ముసురు జల్లులు కురుస్తున్నాయి. వనపర్తి జిల్లావ్యా ప్తంగా 27.0 మి.మీ వర్షపాతం నమోదు కాగా.. అమర చింత 23.0 మి.మీ, మదనాపురం 20.4, పెద్దమందడి 36.5, ఖిల్లా 23.6, గోపాల్‌పేట 37.2, రేవల్లి 35.3, పాన్ గల్ 23.2, వనపర్తి 49.2, కొత్తకోట 26.5, ఆత్మకూరు 22.0, పెబ్బేరు 22.1, శ్రీరంగాపురం 16.9, పీపనగండ్ల 20.0, చిన్నంబావి 21.6 మి.మీ. వర్షపాతం కాగా వనప ర్తిలో అత్యధికంగా 49.2 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది.

కూలిన ఇండ్లు.. తప్పిన ప్రమాదం

కొత్తకోట, జూలై 20: పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బీడీ కార్మికురాలు, దివ్యాగురాలైన రజీయాబేగం, సురేందర్ ఇళ్లు శనివారం ఉదయం కూలిపోయాయి. కుటుంబ సభ్యులు బయట ఉండడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ ఖాజామైనుద్దీన్ బాధితులను పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని డిప్యూటీ తాసీల్దార్ శివ కుమార్‌కు సమాచారం అందించారు.

నేలమట్టం..

పెద్దమందడి, జూలై 20: మండలంలోని నాలుగు రోజు లుగా కురుస్తున్న ముసురు వర్షాలకు ఆయా గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. మండల కేంద్రంలోని చాకలి చిన్న బాలస్వామి, పిల్లికుంటతండాలో కేతావత్ రాకేశ్, వీరాయ పల్లిలో బోయ చెన్నయ్య ఇంటిగోడలు కూలిపోయాయి. ఇండ్లు కూలిపోయిన విషయం తెలుసుకున్న ఆర్ఐ తిరుప తయ్య కూలిన ఇండ్లను పరిశీలించి ఇంటి యజమానులతో మాట్లాడారు. వర్షాలకు పడిపోయిన ఇండ్లను నమోదు చేసి నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు పేర్కొన్నారు.

రుణమాఫీ సమస్యలకు కంట్రోల్ రూం

వనపర్తి, జూలై 20: ఎడతెరిపి లేని వర్షాల కారణంగా రైతు రుణమాఫీ సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లో ప్రత్యే కంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అందుబాటులో ఫోన్ నెంబర్లు ఉంచినట్లు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శనివారం ప్రక టనలో తెలిపారు. రుణమాఫీలో రైతులకు ఏమైనా సమస్య లుంటే టోల్ ఫ్రీ 08545-220351,233525 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. రానున్న రెండుమూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరి కలు జారీ చేయడం జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారం మొత్తంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురువడంతో మట్టి మిద్దెలు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో కా ర్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాతబడి, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి నివాసముం టున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశిం చారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంత రాయం లేకుండా చూడాలని ఆదేశించారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

గద్వాల అర్బన్, జూలై 20: అధికారులు అంకితభా వంతో పనిచేస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని పశు వైద్య, సంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరే షన్ అధికారి రమేశ్ బాబు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దాణా ఫ్యాక్టరీ వద్ద జిల్లా విజయ డెయిరీ ఫాం డిప్యూటీ డైరెక్టర్ సురేశ్ బదిలీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. డిప్యూటీ డైరెక్టర్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో హైదరాబాద్‌లో విధులు నిర్వహించే శ్రీని వాస్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. విజయ డెయిరీ ఫాంను గద్వాల ప్రాంతంలో రూప కల్పన చేసి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బ్యాంక్ లీడ్ మేనేజర్ అయ్యపురెడ్డి, సభ్యులు శివశంకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

సుస్థిర వ్యవసాయంతో జీవనోపాధి

పెబ్బేరు, జూలై 20: చిన్న, సన్నకారు రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తే వారి జీవనోపాధికి ఢోకా ఉండదని వ్యవసాయ విస్తరణ నిపుణురాలు భవానీ అన్నారు. శనివారం మండలంలోని తోమాలపల్లిలో యూత్ ఫర్ యాక్షన్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్న, సన్నకారు రైతులు సమీకృత వ్యవసాయ పద్ధతులను అనుసరించి సుస్థిర వ్యవసాయంపై మొగ్గుచూపాలని కోరారు. ఏడాది పొడువునా ఆదాయం లభించే కోళ్లు, మేకల పెంపకంతో వాటినుంచి వచ్చే వ్యర్థా లను రీసైక్లింగ్ చేయడంతో పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడిన వారవుతారన్నారు. పంటతోపాటు పశువుల పెంప కంతో ఆదాయం రెట్టింపవుతుందని సూచించారు.

పంటల వివరాలను నమోదు చేయాలి

● ఏడీఏ సక్రియానాయక్

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 20 : వానకాలం సీజన్‌కు సంబంధించి పంటల సాగు వివరాలను నమోదు చేయాలని ఏడీఏ సక్రియానాయక్ అధికారులను ఆదేశించారు. మండ లంలోని పుటాన్‌దొడ్డి రైతువేదికలో వ్యవసాయ శాఖ అధి కారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రుణమాఫీ పథకానికి సంబంధించిన సమ స్యలుంటే పరిష్కరించాలన్నారు. రైతుభీమా రెన్యూవల్ చేయాల్సిన రైతులు, కొత్తపట్టా పాస్‌పుస్తకాలు వచ్చిన వారు ఆగస్టు 15వ తేదీలోగా ఏఈవోలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో 4మండలాల వ్యవసాయ అధికారులు అనిత, సురేఖ, ఎండీ అయూబ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల హామీలు నెరవేర్చాలి

ఖిల్లాఘణపురం, జూలై 20: సీఎం రేవంత్‌రెడ్డి ముదిరా జ్‌లకు ఇచ్చిన నాలుగు హామీలను నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యా లయంలో తాసీల్దార్‌కు ముదిరాజ్ సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించి ఆర్థికంగా ఎది గేందుకు తోడ్పాటుందించాలన్నారు. కార్యక్రమంలో మహా సభ మండల నేతలు తదితరులు ఉన్నారు.

గురుపౌర్ణమికి ముస్తాబైన ఆలయాలు

అయిజ, జూలై 20 : పట్టణంలో కొలువుదీరిన సాయి బాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి నిర్వహించేం దుకు దేవస్థాన కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెల్ల వారుజామున మేల్కొలుపు పూజ, భూపాలి, కాగడ హారతి, గణపతి పూజ, పంచామృతాభిషేకం, మంగళస్నానం, మహా మంగళహారతి, ధూపదీప నైవేద్యం, సాయంత్రం సంధ్యా హారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే పట్టణం లోని భ్రమరాంబిక, గుంతరామలింగేశ్వరస్వామి ఆల యంలో రాఘవేంద్రస్వామిని భక్తులు దర్శించుకొనున్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని అయ్యప్ప, సాయిబాబా ఆలయంలో పల్లకీసేవతో వేడుకలు ముగుస్తాయి.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

అమరచింత, జూలై 20: జిల్లాలో కురుస్తున్న వర్షాల తోపా ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టుల నుంచి జూరాల ప్రాజెక్టుకు వరదనీరు భారీగా వస్తుడడంతో నదీతీర, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వన పర్తి ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. మండ లంలోని నందిమల్ల శివారులోని జూరాల ప్రాజెక్టును శని వారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టు నిండకుండను తల పించడంతో ప్రాజెక్టు అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. రెండు మీటర్ల ఎత్తుకు ఐదు షెట్టర్లను ఎత్తి దిగు వకు నీటిని విడుదల చేయించారు. అనంతరం నందిమల్ల శివారులో ఎడమ కాల్వ పక్కన హరితహారం కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల అధికారులు ఎప్పటికప్పుడు అప్ర



మొక్క నాటుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మత్తంగా ఉండి భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా చూడాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ షేక్‌చం ద్‌పాషా, ఎంపీడీవో శ్రీనివాసులు, అమరచింత మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, ఎస్సై సురేశ్ ఉన్నారు.

ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలి

● జిల్లా ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి రజిని

వనపర్తి టౌన్, జూలై 20: ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలని జిల్లా ప్రధాన సివిల్ కోర్టు న్యాయ మూర్తి రజిని పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యా సంస్థల్లో విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండా లని, ర్యాగింగ్‌కు పాల్పడితే ఎన్నో అనర్థాలు, దుష్పరిణా మాలు చోటుచేసుకుంటాయని సూచించారు. సీనియర్

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన సివిల్ కోర్టు జడ్జి రజిని

విద్యార్థులు జూనియర్లకు స్ఫూర్తిగా ఉండాలన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయవ్యవస్థలో చట్టాలు రూపుదిద్దుకున్నాయన్నారు. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే 6 నెలల నుంచి 10ఏండ్ల వరకు జైలు శిక్ష ఉందని, రూ.2వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా విధిస్తారని చెప్పారు. ర్యాగింగ్ నిరోధానికి ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ 18001805522ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ సంద ర్భంగా సఖి కేంద్రం కార్య నిర్వహకురాలు కవిత మాట్లా డుతూ.. సమాజంలో పీడనకు గురైన మహిళలు సఖి కేంద్రాన్ని సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకో వాలన్నారు. ఇందుకోసం 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్ర దించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, కృష్ణయ్య, నరేంద్రబాబు, శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్, సైదులు, డైరె క్టర్ డాక్టర్ జగదీశ్వర్, లోక్ అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముసురుతో వ్యాధులు ప్రబలే ప్రమాదం

● డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి,జూలై 20: జిల్లాలో కురుస్తున్న ముసురు వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని, అందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శనివారం డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా దగ్గు, జలుబు, గొంతునొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, ఆహారం జీర్ణంకాకపో వడం వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇన్‌ఫ్లుఎంజా, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ జ్వరంతోపాటు హైపటైటీస్-ఏ ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాని తెలిపారు. వ్యాధులబారిన అన్ని వయస్సులవారు పడుతుంటారని, చిన్నపిల్లలు, వృద్ధుల్లో ఎక్కువ హానీ ఉంటుందని పేర్కొ న్నారు. ఇంట్లో ఉండే ఆహార పదార్థాలపై మూతలు ఉంచు కోవాలని, నీటిని కాచి వడపోసి తాగాలని, పరిశుభ్రతను పాటించాలని, భోజానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని సూచించారు.

సెల్ఫీలకు వెళ్లి ప్రమాదాలకు గురికావొద్దు

● వనపర్తి ఎస్పీ గిరిధర్

వనపర్తి టౌన్, జూలై 20: జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జల పాతాల వద్ద సెల్ఫీలకు వెళ్లి ప్రమాదాలకు గురికావొద్దని, అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని ఎస్పీ గిరిధర్ జిల్లా ప్రజలకు సూచించారు. జిల్లాలో నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి రోడ్ల పైకి చేరే అవకాశం ఉందని, బాటసారులు, వాహనదారులు రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కార ణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరు వులు, వాగులు, నదుల వద్ద పటిష్టమైన చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడా నికి జిల్లా పోలీస్ శాఖ 24గంటలు అందుబాటులో ఉంటుం దని, ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్నట్లయితే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించా లని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసుల చర్య లకు ప్రజలు సహకరించాలని సూచించారు.

రుణమాఫీ పేరుతో మరోసారి మోసం

అలంపూర్, జూలై 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపా లన చేతగాక రైతుబంధుకు ఎగనామం పెట్టి రుణమాఫీ పేరుతో కొంత మందికి మాత్రమే మాఫీ చేసి రైతులను మోసం చేస్తున్నదని క్యాతూరు పీఏసీసీఎస్ చైర్మన్ రాఘవ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఎన్నికలకు ముందు రూ.2లక్షల రుణమాఫీ అని చెప్పి నేడు షరతుల పేరిట కొందరికే మాఫీ చేసిందన్నారు. కేవలం అసలు మాత్రమే మాఫీ చేసి వడ్డీని రైతుల నెత్తిపై పెట్టిందన్నారు. ఏ విధంగా రుణమాఫీ చేస్తున్నారు ఇటు ప్రభుత్వం, అటు అధికారులకు కూడా అర్థం కావడం లేద న్నారు. రుణమాఫీపై స్పష్టత ఇవ్వడంతోపాటు అర్హులంద రికీ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

253 మందికి రుణమాఫీ

అలంపూర్, జూలై 20 : అలంపూర్ సహకార బ్యాంకులో రూ.లక్షలోపు పంట రుణాలున్న ఖాతాదారు లందరికీ రుణమాఫీ డబ్బులు జమచేసినట్లు మేనేజర్ రేణుక శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే బ్యాంకు పరిధిలో క్యాతూరు పీఏసీసీఎస్‌లో 38 మంది, కలుగొట్ల పీఏసీసీఎస్ పరిధిలో 128, అలంపూర్ పీఏసీసీఎస్ పరి ధిలో 87 మంది రైతులకు వారి ఖాతాల్లో రూ.కోటీ 46ల క్షల 26,047 జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం రూ.లక్షలోపు రుణం ఉన్న 253 మంది రైతులకు ప్రయో జనం చేకూరినట్లు వెల్లడించారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేసేవరకు వదలం

● బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి

వనపర్తి, జూలై 20: కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలతోపాటు ఆరు గ్యారెంటీలను అమలు చేసేవ రకు కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డిని వదిలి పెట్టేదిలేదని బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిర్వహించిన సమావేశంలో వ్యవ సాయ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ముఖ్య అతి థిగా హాజరైన మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. వంద రోజు ల్లోనే ఆరు గ్యారెంటీల మాటున 420 హామీలను నెరవేస్తా మని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల ఆశలను వమ్ము చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మె ల్యేలను చేర్చుకోవడంలో ఉన్న ఉత్సాహం స్థానిక ఎన్నిక లపై లేదని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను పక్క దారి పట్టించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమ ర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, రవీందర్, శ్రీశైలం, జ్యోతి, ప్రభాకర్, రామన్‌గౌడ్, పెద్దిరాజు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

ఆలయాల్లో హైకోర్టు జడ్జి పూజలు

అలంపూర్, జూలై 20: పట్టణంలోని జోగుళాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను శనివారం హైకోర్టు జడ్జి శ్రీమతి జువ్వాడి శ్రీదేవి దర్శించుకున్నారు. వారికి ఆల యాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక జడ్జి కవిత, తాసీల్దార్ మంజుల, డీఎస్పీ